

19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,12 జనవరి 2026

8 పేజీలు


# వైద్య సేవల్లో నిర్లక్ష్యం ఉపేక్షించం

## - కఠిన చర్యలు తప్పవు

- ప్రభుత్వ ఆసుపత్రి సేవలతో ప్రజలు సంతృప్తి చెందాలి
- ఆసుపత్రి అభివృద్ధి సమావేశంలో వైద్య సిబ్బందిని హెచ్చరించిన మంత్రి పార్థసారథి





**నూజివీడు,మేజర్‌న్యూస్ :** పేదల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వ ఏటావేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నదని,అందుకుతగిన విధంగా ప్రజలకు అందించే సేవలలో ఫలితాలు రావాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు.నూజివీడు ఏరియా ఆసుపత్రిలోని వార్డులను ఆదివారం మంత్రి పార్థసారధి పరిశీలించారు. వైద్య సేవలను గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. వార్డులలో, ఆవరణలో పరిశుభ్రత పరిశీలించారు. ఆసుపత్రిలో భద్రతా ఏర్పాట్లను కూడా మంత్రి పరిశీలించారు. అనంతరం జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ లో మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ప్రతీ రోగి ఆసుపత్రిలో సేవలతో సంతృప్తిగా ఇంటికి వెళ్లగలిగే పరిస్థితి తప్పనిసరిగా రావాలని అదే ప్రభుత్వ ఆశయమన్నారు. అందుకు అనుగుణంగా వైద్యులు, సిబ్బంది పనిచేయాలన్నారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం, అలసత్వ ప్రభావం ప్రభుత్వ ప్రతిష్టపై పడుతుందనిఇదిసహించరాని నేరమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సిసి కెమెరాలు పనిచేసే స్థాయిలో ఉండాలని, రోగులకు సిబ్బంది అందించే సేవలపై వైద్యాధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది రోగులకు మెరుగైన సేవలందించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలపై రోగులు ఫిర్యాదు చేస్తే వెనువెంటనే విచారణ చేసిశాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్లమెంట్

- తరువాయి 2లో..

ప.గో.జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో

# సంక్రాంతి సంబరాలు

- ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్,ఎస్పీ,జేసి,డీఆర్వో,అధికారులు
- భోగిమంటలు,గంగిరెద్దుల ఆటలు,చూడముచ్చటగా పల్లెటూరు వాతావరణం





**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిఆదేశాలతోపశ్చిమగోదావరిజిల్లా యంత్రాంగం ఆదివారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. సంక్రాంతి సంబరాలలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్వాగతం పాటతో కళాజాతబృందం కలెక్టర్ నాగరాణికి,ఆహుతులకు స్వాగతం పలికారు. తొలుత వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భోగిమంటలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు.



అనంతరం మావుళ్ళమ్మ దేవస్థానం వేద పండితులు రామచంద్ర ఘణాపాటి, ఫణి శర్మ, ప్రసాద శర్మ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లతో పాటు వారి కుటుంబ సభ్యులందరికీ శాలువాలను కప్పి ఆశీర్వచనాలను అందజేయగా, జిల్లా దేవాదాయ శాఖ అధికారి హరి సూర్య ప్రకాష్ మావుళ్ళమ్మ అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.అనంతరం

- తరువాయి 2లో..

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

- ప్రతి విద్యార్థి ఇంట భారత రాజ్యాంగం పుస్తకం ఉండాలి
- రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి,ఎమ్మెల్యే బడేటి చంటి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక గిరిజన భవన సమావేశ మందిరంలో ఆదివారం ఎస్టీ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ, 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు 200 మంది నిరుపేద విద్యార్థులకు విద్యా ఉపకరణాలు పంపిణీలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి),ఏపి ఎస్టీ కమిషన్ సభ్యులు పన్నర్సు వెంకటప్ప, కాకిలక్ష్మీ సంయుక్తంగా పాల్గొన్నారు. ముందుగా డాక్టరు బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులు, స్వర్గీయ గిరిజన రత్నం సింగంపట్టాభి, స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బడేటి కోటరామారావు (బుజ్జి), తదితర చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.విద్యార్థులకు విద్యాఉపకరణాలు, భారత రాజ్యాంగం పుస్తకాలను, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఎస్టీ ఉద్యోగులు సంఘం డైరీలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఏపీ ఎస్టీ కమీషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని,విద్యకు పేదరికం అడ్డురాకూడని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సదుపాయాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి విద్యార్థి ఇంట మనభారతదేశ జాతీయ గ్రంథం అయిన భారత రాజ్యాంగం పుస్తకం ఉండాలని అన్నారు. 200 మంది విద్యార్థులకు విద్య ఉపకారణాలకు శ్రీకారం చుట్టిన డాక్టరు దేవరకొండ వెంకటేశ్వర్లును అభినందించారు. ఎస్టీ, ఎస్సీ వర్గాలు వారికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రిజర్వేషన్స్

- తరువాయి 2లో..

# తెలంగాణ మద్యాన్ని పట్టుకున్న

## ఎక్సైజ్ అధికారులు



**కుక్కునూర్,మేజర్‌న్యూస్:** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా వారి సంయుక్త ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ అజయ్‌కుమార్‌సింగ్ ఆధ్వర్యంలో, ఎన్ఫోర్స్మెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో కుక్కునూరు మండలం సీతారామనగరం గ్రామంలో27 సుంకం చెల్లించని తెలంగాణ మద్యం సీసాలతో ఒకవ్యక్తిపై కేసు నమోదు చేశామని సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనుబాబుతెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసంక్రాంతిపండుగ పురస్కరించుకుని ఇతర రాష్ట్రాల

- తరువాయి 2లో..

# హైకోర్టు ,జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నా అడుగు

## ముందుకేయని అధికారులు

- సీతారామపురం సత్తెమ్మ గుడిపై చట్టపరమైన చర్యలకు 'నో ' ?
- ఆలయ నిర్వాహకులతో కిందిస్థాయి అధికారులు కుమ్మక్కు ?
- ఫ్లెక్సీ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారనే విమర్శలు
- సంక్రాంతి ఉత్సవాలకు సిద్ధమౌతున్న గుడి నిర్వాహకులు



**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని సీతారామపురం గ్రామం రాజులపాలెంలో పంచాయతీ ఆధీనంలో గల ట్యాంకు పోరంబోకు సర్వే నెంబర్ 287/3,యల్‌పి నెంబర్ 1355ను ఆక్రమించి ఎటువంటి అనుమతులు లేకుండా సత్తమ్మ తల్లి గుడి నిర్మించడంతోపాటు, ఆ ప్రాంత వాసులకు తాగునీటి సరఫరా చేసే ఓహెచ్‌ఆర్ కింద శ్రీకృష్ణుని విగ్రహం ఏర్పాటు చేశారు. నిత్యం పూజలు,లౌడ్ స్పీకర్లు ఏర్పాటుచేసి స్థానికులకు ఇబ్బందులు కలిగేలాకార్యకలాపాలు నిర్వహిస్తూ ఉండటంతో గుడి ఎదురుగా నివాసం ఉంటున్న చెరుకూరి మాధవి,

- తరువాయి 2లో..

# హైకోర్టు ,జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నా అడుగు ముందుకేయని అధికారులు

**మొదటిపేజి తరువాయి**

వేగేశ్న జయంతి, చెరుకూరి సత్యవర ప్రసాదరాజు 2024 నవంబర్ 30న హైకోర్టును ఆశ్రయించారు. మేము హిందువులమే,కానీ వీరు చేపడుతున్న కార్యకలాపాల వల్ల తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నాం. లౌడ్ స్పీకర్లు నిత్యం వాడటం వల్ల వ్యక్తిగత భద్రతకు ఆటంకం ఏర్పడుతుందనిఆలయం విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకోండి అంటూ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు నుండి ఎటువంటి సమాధానం రాకపోవడంతో ఏలూరు కి చెందిన ప్రముఖ న్యాయవాది గొట్టుముక్కల రోనాల్డ్ రాజు ఆధ్వర్యంలో చెరుకూరి సత్య నరసింహారాజు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కి నోటీసు ఇచ్చారు. స్పందించిన జిల్లా కలెక్టర్ 2025 లక్టోబర్ 30న నరసాపురం ఆర్డీవో, జిల్లా పంచాయతీ అధికారి, నీటిపారుదల శాఖ ఈ ఈ తాసిల్దార్లకు ఈ విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రారంభోకు, ఇతర ప్రభుత్వ స్థలాలలో గుడి, చర్చి, మసీదు లాంటి నిర్మాణాలు జరిగితే వెంటనే కూల్చివేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నందున వెంటనే చర్యలకు ఉపక్రమించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 2025 నవంబర్ 25న హైకోర్టు మూడు నెలలలోపు ట్యాంకు పోరంబోకులో అనుమతులు లేకుండా నిర్మాణం చేసిన సత్తమ్మ గుడి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. హైకోర్టు న్యాయవాది గొట్టుముక్కల రోనాల్డ్ రాజు ఆధ్వర్యంలో నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ప్రభుత్వా న్యాయవాది రత్న కుమార్,గ్రామ పంచాయతీల స్టాండింగ్ కౌన్సిల్ వై కోటేశ్వరరావు, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాది నాగ చంద్రిక, రెవెన్యూ అసిస్టెంట్ ప్రభుత్వా న్యాయవాది శివప్రసాద్ తదితరులకు నోటీసులు జారీ చేశారు. హైకోర్టు ఆదేశించి నెల 15 రోజులు గడిచినప్పటికీ సంబంధిత శాఖల అధికారులు ఎటువంటి చర్యలకు ఉపక్రమించలేదు. స్థానిక ఆర్డిఓ,పోలీసు ఉన్నతాధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి కిందిస్థాయి అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ స్పందించకపోవడంతో చెరుకూరి సత్యవర ప్రసాదరాజు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మూడుసార్లు ఫిర్యాదు చేశారు.

అయినప్పటికీ సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపట్టకపోగా ఆ ప్రాంతంలో ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేసి కిందిస్థాయి అధికారులు చేతులు దులుపుకున్నారు. అధికారులు ఉదా శీనంగా వ్యవహరిస్తూ ఉండటం వల్ల గుడి లోపల ఉన్న విగ్రహాలను బయటకు తీసి రంగులు వేసి,ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఈ సంక్రాంతికి పెద్ద ఎత్తున ఉత్సవాలు జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఆలయ నిర్వహకులతో కిందిస్థాయి అధికారులు కుమ్మక్కు అయ్యి జిల్లా కలెక్టర్,హైకోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయటం లేదనే విమర్శ ఆ ప్రాంతంలో వినిపిస్తోంది. జిల్లా కలెక్టర్, హైకోర్టు ఆదేశాలను అమలు చేయని అధికారులు ప్రజా సమస్యలపై ఎలా దృష్టి సారిస్తారనే విమర్శ వినిపిస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సత్తమ్మ గుడి విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు రంగంలోకి దిగాలని చెరుకూరి సత్యవర ప్రసాదరాజు కోరారు.

# సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన పితాని వెంకట్



**పోడూరు, మేజర్ న్యూస్ :** పోడూరు మండలం కొమ్ముచిక్కాలలో పేద వర్గాలకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన 42 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.23,08,177 నగదు విలువగల చెక్కులను మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారా యణ తనయుడు పితాని వెంకట్ కొమ్ముచిక్కాల పార్టీ కార్యాల యంలో ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి కూటమి మండల, గ్రామ అధ్యక్షులు,ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు స్వామి వివేకా నంద జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యుడు రాయపూడి భవానీ ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉక్కు కండలు, ఇనుప నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువకులే దేశానికి నిజమైన ఆస్తి అని ప్రబోధించిన గొప్ప యోగి స్వామి వివేకానందుడు అని, ఆయన పుట్టినరోజునే జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటారనీ అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు,

# ప్రజలకు పోలీసుల సూచన

**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్ :** రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజల ముఖ్యంగా మహిళలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ ఎంవి సుభాష్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రయాణాలలో విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఇళ్లకు తాళాలు వేసి ఊళ్లకు ప్రయాణించేటప్పుడు విలువైన వస్తువులను లాకర్లో భద్ర పరుచుకోవాలని సూచించారు. ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోవాలని సిఐ సుభాష్ తెలిపారు. ఇన్స్పెక్టర్ ఎం వి సుభాష్ 94407 96627,సబ్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ 94407 96628,క్రైమ్ ఏ ఎస్ ఐ నెంబర్ 83676 24204 కు సమాచారం అందించాలని సిఐ తెలిపారు.

# వడ్డీ రఘురాంకి పలువురి ప్రశంసలు



**తాడేపల్లిగూడెం/పెంటపాడు, మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్గా నియమించబడ్డ వడ్డీ రఘురాం నాయుడుని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు అభినందించారు. పెంటపాడుకు చెందిన నల్లిమిల్లి అంజిరెడ్డి వాతంశెట్టి లక్ష్మి, హేమావతి,శ్రీనివాస్ రెడ్డి సురేష్ రెడ్డి లింగారెడ్డి లీలా కృష్ణారెడ్డి పలువురు వడ్డీ రఘురాంని అభినందించారు.

## మెగాస్టార్ సినిమా విడుదల సందర్భంగా అభిమానులతో కేక్ కటింగ్



ఏలూరు,మేజర్న్యూస్ : మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర్ వర ప్రసాద్ గారు' చిత్రం విడుదల సందర్భంగా మెగా అభిమానులతో పాటు కేక్ కటింగ్ కార్యక్రమం స్థానిక విజయలక్ష్మి థియేటర్ వద్ద ఆదివారం రాత్రి జరిగింది.

జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, శాసనసభ్యులు బడే టి రాధాకృష్ణయ్య (చంటి),విజయవాడ ఆర్టీసీ జోన్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు , ఏలూరు ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న మెగా అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ మద్యాన్ని పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

**మొదటిపేజి తరువాయి**

నుంచి అక్రమంగా మద్యం రవాణా చేయుట ,కలిగి ఉండుట అమ్మటం వంటి నేరములకు పాల్పడితే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపెరిండెంట్ అజయ్ కుమార్ సింగ్ తెలిపారు.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యం ఉపేక్షించం - కఠిన చర్యలు తప్పవు

**మొదటిపేజి తరువాయి**

సభ్యుల అభివృద్ధి నిధుల నుండి అందించిన అంబులెన్స్కు డ్రైవర్ లేని కారణంగా వినియోగించు కోలేకపోతున్నామని ఆసుపత్రి వైద్యులు తెలిపారన్నారు. సబ్ కలెక్టర్ బి, వినూత్న హాస్పటల్ సూపరింటెండెంట్, అభివృద్ధి కమిటీ,సభ్యులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

**మొదటిపేజి తరువాయి**

అనుగుణంగా నిబంధనల మేరకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. విధులుపట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై కమిషన్ తగుచర్యలు తీసుకోవడానికి వెనుకాడదన్నారు. బడేటి రాధాకృష్ణయ్య ( చంటి) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సహకారంతో ముందుకు అడుగులు వేస్తున్నామని అన్నారు. మంచికార్యక్రమాలు చేస్తే ప్రజలు గుండెల్లో పదికాలాలపాటు గుర్తు పెట్టుకుంటారని అన్నారు. డా.దేవరకొండ వెంకటేశ్వర్లు ప్రతి సంవత్సరం ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. గిరిజన భవన్ ఏర్పాటుకు మా సోదరులు స్వర్గీయ బడేటి కోటరామారావు (బుజ్జి) అప్పటి జిల్లా కలెక్టరు కాటమనేని భాస్కర్ దృష్టి తీసుకువచ్చి కృషిచేశారని,10 సంవత్సరాలు అయినను గిరిజన సోదరులు గుర్తుచేయడం నాకు ఎంతోగానో ఆనందం కలిగిందని అన్నారు. అలాగే మీరు కోరుకుంటున్న జిల్లా గిరిజన ఉద్యోగులు సంఘభవనానికి స్థల సేకరణకు కృషిచేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎస్టీ కమిషన్ సభ్యులు పన్నర్సు వెంకటప్ప,కాకి లక్ష్మీ, ఏయంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,ట్రైబల్ వెల్ఫేరు డిప్యూటీ డైరెక్టరు పి.జగన్నాథ రావు, ట్రైబల్ స్టూడెంటు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప, ఏపీ ట్రైబల్ ప్రెసిడెంటు టి.నాగేశ్వర రావు, సంఘం నేషనల్ ప్రెసిడెంటు డా. దేవరకొండ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్టీ సంఘాలు నాయకులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప.గో.జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**మొదటిపేజి తరువాయి**

గంగిరెద్దుల ఆటలు, సంక్రాంతిలో ప్రత్యేకంగా నిలిచే అలంకరించిన ఎడ్ల బండి, పిట్టలదొర కోతలు, సోదిమ్మ చెప్పే మాటలు, హరిదాసుల కీర్తనలు తిలకించటంతో పాటు, కోడిపుంజులనుపట్టుకొనిఫోటోలను దిగారు. గోమాత కు, దూడకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా అధికారులతో ఫ్రెండ్లీ స్పోర్ట్స్. టగ్ ఆఫ్ వార్లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ టీం విజేతగా నిలిచింది. సంక్రాంతి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు అంబికా డాన్స్ అకాడమీ వారిచే మహిషాసుర మర్దిని ప్రదర్శన, ఫోక్ డాన్స్ మిమిక్రీ కళాజాత బృందం వారిచేహరిదాసుల సంక్రాంతి ప్రదర్శన, కొమ్మదాసరి, పిట్టల దొర, జంగమదేవర, బుడబుక్కలు, సోదమ్మ వేషాలు,జిల్లా విద్యాశాఖ వారిచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భారతీయ విద్యా భవన్ పాలకొల్లు విద్యార్థులు అయోధ్య రాముడు సాంగ్ డాన్స్ ప్రదర్శన,ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ భీమవరం విద్యార్థులు భీమవరం బీట్స్ సాంగ్ డాన్స్ ప్రదర్శన,రూట్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తణుకు విద్యార్థులు గొబ్బియల్లో సాంగ్ డాన్స్ ప్రదర్శన,భారతి విద్యా భవన్ పాలకొల్లు విద్యార్థులు హేమంతమంచులో సాంగ్ డాన్స్ ప్రదర్శన,విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అడవి తల్లికి వందనం సాంగ్ డాన్స్ ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మావుళ్ళమ్మ దేవస్థానం ప్రసాదాలు చక్ర పొంగలి,పులిహోర అందరికీ అందించగా, డిఆర్డిఏ ఆధ్వర్యంలో పూత రేకులు, తదితర సాంప్రదాయ వంటకాలను ఆహుతులకు రుచి చూపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తెలుగువారికి అన్ని పండుగలు కంటే సంక్రాంతి చాలా పెద్ద పండుగ అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేరు పేరున అందరికీ కృతజ్ఞతలు, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ గోదావరి క్రీడా సంబ రాలు పేరిట క్రీడా పోటీలను నిర్వహించడం స్ఫూర్తిదాయ కమ న్నారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా పాడిపంటలకు పుట్టినిల్లు అన్నారు. మీ అందరి సమక్షంలో సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం గోదావరి క్రీడా ఉత్సవాలు సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న విజేతలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, వివిధ శాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు, నరసాపురం, భీమవరం ఆర్డీవోలు, వివిధ శాఖల సిబ్బంది, భీమవరం పట్టణ ప్రజలు, పాల్గొన్నారు.

# క్రీడా పోటీలను ప్రోత్సహిస్తున్న పోలీస్ శాఖ





– డి.ఎస్.పి శ్రావణ్ కుమార్

**భీమడోలు,మేజర్ న్యూస్ :** సంక్రాంతి పురస్కరించుకుని యువత అసాంఘిక కార్యక్రమాల వైపు దృష్టి సారించకుండా చూసేందుకు,పోలీస్ శాఖ సాంప్రదాయ క్రీడా పోటీల నిర్వహణను ప్రోత్సహిస్తుందని,డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ తెలిపారు. భీమడోలు ఎస్సై షేక్ మదీనా భాష ఆధ్వర్యంలో పొలసానిపల్లి కేంద్రంగా మండల స్థాయి వాలీబాల్ పోటీలను పొలసానపల్లి బి.సి.కాలనీలో నిర్వహించారు.వివిధ గ్రామాలకు చెందిన 8 జట్లు పాల్గొన్నాయి.తొలి పోటీ ఆగడాల లంక, అంబరుపేట జట్ల మధ్య జరిగింది.పోటీల నిర్వహణ బాధ్యతను గ్రామ పంచాయతీ తరుపున సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన తీసుకున్నారు. సామాజిక కార్యకర్త,పారిశ్రామికవేత్త షేక్ హసేన కార్యక్రమ నిర్వహణకు తన వంతు సహాయ,సహకారాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్పి పాల్గొనగా,అతిథిగా భీమడోలు సిఐ.విల్సన్ హాజరయ్యారు. పోటీలను డిఎస్పి. వాలీబాల్ సర్వీసుతో ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ యువత సెల్ఫోన్లను అవసరం మేరకు మాత్రమే వాడాలని, దాని వాడకాన్ని వ్యసనంగా మార్చుకో రాదని సూచించారు.మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని హితవు ను పలికారు. కార్యక్రమంలో ద్వారకాతిరుమల ఎస్సై సుదీర్ తో పాటు, కూటమి నాయకులు మునగంటి రమేష్,ఎం శ్రీను,డి రాజేష్ పాల్గొన్నారు.

# పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

– ఆల్ ఇండియా బార్ పరీక్షలో గిరిజన యువతి నాగ అశ్విని ఉత్తీర్ణత



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదిలేదని నిరూపించారు బండిబోయిన నాగఅశ్విని. మొదటి ప్రయత్నంలోనే ఉత్తీర్ణత సాధించి తన లక్ష్యాన్ని నెరవేర్చుకున్నారు. ఆల్ ఇండియా బార్ పరీక్షలో ఉత్తీర్ణులు కావడంతో గిరిజన యువతి నాగ అశ్వినికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని తాళ్లకట్టుపల్లి గ్రామానికి చెందిన బండి బోయిన వెంకటేశ్వరరావు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. ఆయన కుమార్తె నాగ అశ్విని ఎల్.ఎల్.బి పూర్తి చేసి ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్ర వరం జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ సభ్యురాలిగా ఉన్నారు.ఆమె భర్త డాక్టర్ గంగాధర్ నల్లజర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారిగా పనిచేస్తున్నారు. తన భర్త ఇచ్చిన ప్రోత్సాహంతో తన పట్టుదలతో మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించానని ఆమె తెలిపారు.భవిష్యత్తులో న్యాయవాద వృత్తిలో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కూర్చున్నాను ఉన్నత శిఖరా లను అధిరోహించాలని అన్ని వర్గాల ప్రజలు కోరారు.

## పారిజాత గిరి కొండపై ధనుర్మాస మహోత్సవం



**జంగారెడ్డి గూడెం,మేజర్ న్యూస్ :** గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం 27వ రోజు కొండపై మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కళ్యాణ మండపంలో విశేషంగా తీర్చిదిద్దిన రంగవల్లులతో 300కు పైగా గంగళముతో విశేష అక్కడ అరిసెల్ ప్రసాదం స్వామివారికి నివేదన చేశారు. కార్యక్రమ విశేషాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు వివరించారు. ఉభయ దాతలుగా నడిపల్లి ఆంజనేయరావు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లూరి రామకృష్ణ, ధర్మకర్త సురేంద్ర,వికాస తరంగణి, ధనుర్మాస గోష్టి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ ఏర్పాట్లను ఈవో కలగర శ్రీనివాస్ పర్యవేక్షించారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గులు పోటీలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని రాజీవ్ నగర్ శివాలయం రోడ్డు కాళీ మైదానంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు, పాల్గొన్న 25 మందికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ ఎం.వి.సుభాష్ మాట్లాడుతూ జూదక్రీడలు, అసాంఘిక కార్యక్రమాలకు యువత లోనవకుండా సాంప్రదాయ క్రీడలపై మొగ్గు చూపాలని సూచించారు.మరో ముఖ్య అతిథి సామాజికవేత్త దాకారపు కృష్ణ మాట్లాడుతూ ఏ వృత్తిలో ఉన్నవారైనా గౌరవంగా జీవించడమే ఎంతో విలువనిస్తుందని అన్నారు. సాంప్రదాయ క్రీడలు,సేవా చైతన్య కార్యక్రమాలు చేపడుతున్న డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులను అభినందించారు. అనంతరం ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వీర ప్రసాద్,అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు అమృతల రంగా, గౌరవ అధ్యక్షులు నేలపోలు ప్రభాకర్ రావు, అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణరావు పఠాన్ బాజీ, ఉపాధ్యక్షులు లింగంకుంట శ్రీనివాస్, నాగేంద్ర,దాసరి నాగరాజు,28 వార్డు కౌన్సిలర్ కె లావణ్య, న్యాయ నిర్ణేతలుగా కెఎల్ఎన్ ధనకుమార్, బాలాజీ నగర్ ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగరాజు పాల్గొన్నారు.

## టిడిపి నేత 'నంబూరి'ని పరామర్శించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి జంగా రెడ్డిగూడెంలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్,టిడిపి సీనియర్ నాయకులు నంబూరి రామచంద్ర రాజును ఆసుపత్రికి వెళ్లి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పరామర్శించారు. ఆసుపత్రిలో నంబూరి రామచంద్ర రాజును ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ప్రమాదం జరిగినఘటన వివరాలనుఅడిగి తెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెప్పి త్వరగా తిరిగి కోలుకోవాలని, సాధారణ స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్,నాయకులు మహంకాళి అమ్మోహనరావు,సిహెచ్ రామ లింగేశ్వరరావు,షేక్ ముస్తఫా,షేక్ యాకూబ్,తదితరులు ఉన్నారు.

## వడ్డెర ఓబన్న చేసిన త్యాగాలు మరువలేనివి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధులు వడ్డెర ఓబన్న చేసిన త్యాగాలు మరువలేనివని పలువురు టిడిపి నాయకులు నివాళులర్పించారు. జంగారెడ్డిగూడెం పట్టణం 27వ వార్డు వడ్డెర సంఘం పిలుపు మేరకు ఆదివారం ఓబన్న జయంతి ఘనంగా జరిగింది. ఓబన్న చిత్రపటానికి పలువురు పూలమాలలు వేశారు.పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టి బోయిన రామలింగేశ్వర రావు, సీనియర్ టిడిపి నాయకులు పెనుమర్తి రామకుమార్,మద్దిపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ వడ్డెర ఓబన్న జీవిత విశేషాలను వివరించారు.27వ వార్డులో ఓబన్న విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించి వెంటనే సీనియర్ నాయకులు పరిమి సత్తిపండు రూ.5వేలు ప్రకటించారు. రావూరి కృష్ణ కూడా తన వంతుగా ఆర్థిక సహాయం చేస్తానని వాగ్దానం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి కోనేటి చంటి,బూరుగుపల్లి సూరిబాబు, రాష్ట్ర పూసల సంఘం డైరెక్టర్ చేను ప్రసాద్,వడ్డెర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మాతృమూర్తి మృతి



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** జనసేన నియోజకవర్గ నాయకులు, కొప్పర్రుశ్రీ సీతారామ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోలిశెట్టి గణేశ్వరరావు మాతృమూర్తి లీలావతి (86) ఆదివారం ఉదయం మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమార్తె గత ఏడాది మరణించారు. లీలావతి దంపతులు కొప్పర్రు గ్రామంలో పలు పురాతన దేవాలయాల నిర్మాణాలకు అంకురార్పణ చేశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ కొప్పర్రు విచ్చేసి లీలావతి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. గణేశ్వరరావు తో పాటు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# ప్రజాదర్బార్‌లో ఎస్టీ,ఎస్సీ,దివ్యాంగుల అర్జీలకు మొదటి ప్రాధాన్యత



– విజ్ఞప్తులు స్వీకరించిన ఎస్టీ కమీషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి ,సభ్యులు వెంకటప్ప,లక్ష్మీ

ఏలూరు,మేజర్‌న్యూస్: స్థానిక గిరిజన భవనం సమావేశ మందిరంలో ఆదివారం ప్రజాదర్బార్ నిర్వహించి, ప్రజలు, అసోసియేషన్ ప్రతినిధులు నుండి రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి,సభ్యులు పన్నర్సు వెంకటప్ప, కాకి లక్ష్మీసంయుక్తంగా అర్జీలనుస్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్టీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులుగాని సమస్యలు తలెత్తునా రాష్ట్ర ఎస్టీ కమీషన్ వెంటనే స్పందిస్తుందని,అవసరాన్ని బట్టి స్వయంగా వచ్చి విచారించి తక్షణం పరిష్కారం చేస్తామన్నారు. భారత రాజ్యాంగంలో ఎస్టీ, ఎస్సీ వర్గాలకు కల్పించిన హక్కులను కాపాడతామని, నిర్లక్ష్యం చేసిన అధికార్లుపైచర్యలకుసిఫార్సు చెయ్యడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో 2019- 24 ఎస్టీ, ఎస్సీ కమిషన్ సరిగ్గా పనిచేయ లేదని, ఎస్సీ,ఎస్టీ వర్గాలు ప్రజలు,సంఘాలు సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో క్రొత్త ఎస్టీ కమీషన్ ఏర్పడిందని మరలా పూర్వవైభవం తీసుకువస్తామని, ఎస్టీ,ఎస్సీ కుటుంబాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేస్తామని అన్నారు. పోలీసు స్టేషనులో నమోదైన ప్రతి ఫిర్యాదుకు ఎఫ్ ఐఆర్ కాపీ ఇచ్చి, బాధితులకు సత్వరన్యాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేరు డిప్యూటీ డైరెక్టరు పి.జగన్నాథ రావు, ట్రైబల్ స్టూడెంటు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప,ఏపీ ట్రైబల్ ప్రెసిడెంటు టి.నాగేశ్వరరావు,సంఘం నేషనల్ ప్రెసిడెంటు డా.దేవరకొండ వెంకటేశ్వర్లు, ఎస్టీ సంఘాలు నాయకులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, మహిళలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం



– ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ నాగరాణి

భీమవరం,మేజర్‌న్యూస్ : భీమవరం కలెక్టరేట్ వశిష్ఠ సమావేశ మందిరము నందు ఆదివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రేనాటి వీరుడు,స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంత్యోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది. తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఒడ్డే ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర పండుగగా ఒడ్డేఓబన్న జయంతిని నిర్వహించు కొనుచున్నామన్నారు. వడ్డే ఓబన్న నడిచిన మార్గం అందరికీ స్ఫూర్తి దాయకమని అన్నారు. బ్రిటిష్ వారిపై ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన పోరాటంలో ఆయనకు సహాయకుడిగా ఉంటూ వడ్డేఓబన్న చేసిన పోరాటంఎంతో స్ఫూర్తిదాయక మని అన్నారు. ఆసమయంలో బోయలు, చెంచులతో కూడిన సంచార తెగ సైన్యాన్ని సమర్థవంతంగా నడిపించి కుంఫణి సైన్యాన్ని ఊచ కోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడని కొనియాడారు. నంద్యాల జిల్లా సంజామాల గడ్డపై 1807 సంవత్సరం జనవరి 11న వడ్డే సుబ్బమ్మ,సుబ్బయ్య దంపతులకు ఓబన్న జన్మించారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఏవి.సూరిబాబు, బీసీ సంక్షేమ శాఖ వసతి గృహం అధికారులు. కె.లీల రాజేశ్వరి, ఆర్.అరుణ్ కుమారి, బిగీతా రమేష్,ఎల్.కరుణా కర్,కె.నాగేంద్ర, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పిఎం,సిఎం,డిప్యూటీ సిఎం

## – టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడి



ఏలూరు,మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రరాజధాని అమరావతి నిర్మాణం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. సోమవారం ఏలూరు గిరిజన భవన్లోనిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో అమరావతినే రాజధానిగా చెప్పి, 2024లో మళ్లీ కాదని మాట మార్చినప్పుడు ప్రజలు ఏ విధంగా గుణపాఠం చెప్పారో అందరూ చూశారని అన్నారు. ఇటీవల మీడియా సమావేశం ద్వారా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విషపూరిత వ్యాఖ్యలు చేసిన తీరే ఇందుకు నిదర్శనమని విమర్శించారు. గతంలో జగన్మోహన్ రెడ్డి నదీ జలాల పక్కన రాజధాని ఉండకూడదని వ్యాఖ్యానించారని, అదే మాటలకు వైసీపీ నేతలు పేర్ని నాని,సజ్జల రామకృష్ణారెడ్డి వత్తాసు పలుకుతూ సన్నాయి నొక్కులు నొక్కారని మండిపడ్డారు. అమరావతి రాజధానిగా కొనసాగాలా లేదా అనే విషయంపై వైసీపీ వెంటనే తన నిర్ణయాన్ని వెల్లడించాలని అన్నారు. ఈ అంశంపై సమాధానం చెప్పకుండా ప్రాంతాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొ దుతున్నారని ఆరోపించారు. లోక్‌సభలో ప్రవేశపెట్టబోయే రాజధాని బిల్లుకు వైసీపీ సుము ఖంగా ఉందా లేదా అన్నది ప్రజలకు తెలియజే యాల్సిన బాధ్యత ఆపార్టీపై ఉందన్నారు. ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే సంక్షేమం దానంతటదే వస్తుందని,ప్రజలు తమ కాళ్ల మీద తామే నిలబడతారని బడేటి చంటి స్పష్టం చేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని మీరా బడేటి పిలుపునిచ్చారు.

# రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి ,సభ్యులకు స్వాగతం




ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక రెవిన్యూ అతిథిగృహంలో ఆదివారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి ,సభ్యులు పన్నర్సు వెంకటప్ప, కాకి లక్ష్మీ లను మర్యాదపూర్వకంగా కలసి,ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్ లు పూలమొక్కలను అందజేసి ఘనస్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ట్రైబల్ వెల్ఫేరు డిప్యూటీ డైరెక్టరు పి.జగన్నాథ రావు, తహశీల్దారు కె.గాయత్రిదేవి, సంబంధిత అధికారులు, ట్రైబల్ స్టూడెంటు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప,ఏపీ ట్రైబల్ ప్రెసిడెంటు టి.నాగేశ్వరరావు, సంఘం నేషనల్ ప్రెసిడెంటు డా.దేవరకొండ వెంకటేశ్వర్లు, ఎస్టీ సంఘాలు నాయకులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు,మహిళలు, స్థానిక ప్రజలు, పెద్దఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు.

# చేతి వృత్తి దారుల క్యాలెండర్ ఆవిష్కరణ




ఏలూరు, మేజర్ న్యూస్ : ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా చేతి వృత్తి దారులు తీవ్రంగా నష్టపోతున్నారని చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా సమితి కన్వీనర్ కదుపు కన్నయ్య కో-కన్వీనర్ పొతేల పెంటయ్య తెలిపారు. చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సమితి ముద్రించిన 2026 వార్షిక క్యాలెండరును ఆదివారం సిపిఐ స్ఫూర్తి భవనంలో జిల్లా నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్నయ్య,పెంటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు కారణంగా కను మరుగవుతున్నాయని అన్నారు. గతంలో కులాల ఆధారంగా చేతి వృత్తిదారులు ఉండేవారని, ఈనాడు వృత్తుల ఆధారంగా చేతి వృత్తి దారులు ఉన్నారని వారు పేర్కొన్నారు. చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న పేదవారికి ఆయా వృత్తుల కార్పొరేషన్లు ద్వారా రుణాల మంజూరు చేయాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. క్యాలెండర్ ఆవిష్కరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, చేతి వృత్తి దారులు యర్రా వెంకటేశ్వర్లు,బి ప్రసాద్,కనకం జగన్,గేదెల నాగేశ్వరరావు,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి జూదాలు వద్దు - ఆటలు ముద్దు



కామవరపుకోట,మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి అని కామవరపుకోట ఎస్సై పి చెన్నారావు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా యువతలో ఉత్సాహం నింపేందుకు వారు జూ దా లకు దూరంగా ఉండాలి అన్న ఉద్దేశంతో మండల కేంద్రమైన కామవరపుకోటలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చెన్నారావు మాట్లాడుతూ యువకులు అందరూ సంక్రాంతి పండుగ రోజులలో రకరకాల జోదాలకు దూరంగా ఉండాలని వాలీబాల్ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు. జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ తడికలపూడి పోలీసు వారు నిర్వహిస్తున్న ఈ వాలీబాల్ పోటీలలో ప్రథమ బహుమతి 10వేలు ద్వితీయ బహుమతి 5వేలు గా ప్రకటించారు. సంక్రాంతి సంబరాలలో జూదాలు వద్దు. ఆటలు ముద్దు అన్న నినాదంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్టు చెన్నారావు తెలిపారు.

# శ్రీ గంగానమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి





– ఎంపి పుట్టా మహేష్,ఎమ్మెల్యే బడేటి చంటి,జపసేన నేత అప్పలనాయుడు

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** శ్రీగంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎంపి పుట్టా మహేష్ కుమార్,టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటిఆకాంక్షించారు. ఏలూరు దక్షిణపువీధి శ్రీగంగానమ్మ,శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ వినుకొండ అంకమ్మ, శ్రీ పోతురాజు బాబుల జాతర మహోత్సవంలో భాగంగా ఆదివారం మేడల్లో కొలువుదీరిన శ్రీ నల్ల మారెమ్మ అమ్మవారిని ఎంపి పుట్టా మహేష్, ఎమ్మెల్యే బడేటి చంటి,ఆర్టీసి విజయవాడ జోన్-2 చైర్మన్‌రెడ్డి అప్పలనాయుడు దర్శించుకున్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపి పుట్టా, ఎమ్మెల్యే బడేటి మాట్లాడుతూ దక్షిణపు వీధిలో శ్రీగంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని కమిటీ సభ్యులంతా ఐక్యమై వైభవంగా నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. వారివెంట ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కార్పొరేటర్ కర్రి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ కరణం గణేష్, డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ తవ్వా అరుణకుమారి, ఏలూరు సర్వజన సమ్మేళన దక్షిణపు వీధి జాతర కమిటీ గౌరవ అధ్యక్షులు చలువాది బ్రహ్మయ్య,జాతర కమిటీ అధ్యక్షులు అద్దేపల్లి వెంకటేశ్వరరావు, మరియు జాతర కమిటీ సభ్యులు,వివిధ డివిజన్లో ఇన్చార్జులు, కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతు పనులు పరిశీలించిన విప్ నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మెయిన్ రోడ్‌లో జరుగుతున్న రోడ్డు మరమ్మతు పనులను ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, నరసాపురం పట్టణ ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన తాత్కాలిక మరమ్మతులతో పాటు, త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేసి పూర్తిస్థాయి రోడ్డు పనులు చేపడతామని హామీ ఇచ్చారు. రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తపస్య స్కూల్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు.



**కామవరపుకోట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కామవరపుకోట తపస్య స్కూల్ ప్రాంగణంలో తపస్య స్కూల్ విద్యాసంస్థలు, సంతూర్ కంపెనీ సౌజన్యంతో ఆదివారం సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్, వనిత క్లబ్ కామవరపుకోట ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో సందడి చేశారు. కార్యక్రమంలో సంతూర్ కంపెనీ ఏ ఎస్ ఎం పి సత్యనారాయణ , జె ఎస్ ఓ పి రవికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వాసవి క్లబ్ కు చెందిన తోకల రాజేష్, జయవరపు ప్రసాద్ , కోరుకొండ శ్రీనివాసరావు కార్యక్రమాలు నిర్వహణలో సహకరించారు. తపస్య స్కూల్ డైరెక్టర్ ఊర కరణం జగన్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు చేరావేటంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. మహిళల ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. ముత్యాలముగ్గుల పోటీలు ఉత్సాహభరితంగా సాగి కామవరపుకోటలో సంక్రాంతి సంబరాలకు మరింత శోభను చేకూర్చాయి.

# బట్లమగుటూరులో రూ.50 లక్షలతో ఇంటిగ్రేడ్ ల్యాబ్ నిర్మాణం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** ఆలమూరు (భట్లమగుటూరు) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఇంటిగ్రేడ్ ల్యాబ్ రూ. 50 లక్షల వ్యయంతో మాజీ మంత్రి ఆచంట నియోజకవర్గం శాసనసభ్యులు పీతాని సత్యనారాయణ డిసెంబర్ నెలలో శంకుస్థాపన చేయడం జరిగింది, ఆదివారం పెనుమంట్ర మండల జనసేన అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్ బట్లమగుటూరు గ్రామ జనసేన అధ్యక్షులు బయ్యే బాలాజీ స్థానికులు బయ్యే సామ్యూల్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం నందు నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేట్ ల్యాబ్ పనులను పరిశీలించడం జరిగింది వెంకటకార్తీక్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన నాయకులు శ్రీనివాస్ శ్రీకాంత్ ప్రతాప్ బన్నీ కిరణ్ శోభన్ సందీపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణనతో పాటు కులగణన కూడా నిర్వహించాలి



**వీరవాసరం,మేజర్ న్యూస్ :** వీరవాసరం మండలం గవరపాలెంలో ఆదివారం తూర్పుకాపు సంఘం సమావేశం నిర్వహిం చారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా జనగణన చేపట్టేందుకు ప్రతి జిల్లాకు అధికారులను నియమించినందుకు సమావేశంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. జనగణనతో పాటు కులగణన కూడా నిర్వహించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సంఘం తరఫున డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో తూర్పుకాపు కమిటీల ఏర్పాటు, కుల జనాభా లెక్కలను సేకరించి ఉన్నతాధికారులకు అందించడం,గ్రామం గ్రామాన ప్రజలను చైతన్య పరచడం వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమాలను సమిష్టిగా ముందుకు తీసుకెళ్లాలని తూర్పుకాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం ఉభయగోదావరి జిల్లాల అధ్యక్షుడు లోపింటి చిరంజీవి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో లంక సత్యనారాయణ,రౌతు శ్రీనివాస్,సేనపతి శివ సత్యనారాయణ, నడిపుడి శ్రీనివాస్, గొర్రెల పనింద్ర, చెన్నాడ సత్యనారాయణ, బోర్లు సుమిత్ర, ఇశఖ లక్ష్మి, రౌతు లక్ష్మీపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముదునూరి శ్రీకృష్ణంరాజు పుట్టినరోజు వేడుక



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** వైసీపీ యువ నాయకులు, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు తనయుడు శ్రీ కృష్ణంరాజు పుట్టినరోజు వేడుక పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ముదునూరి నివాసంలో నరసాపురంతో పాటు, మొగల్తూరు, నరసాపురం మండలాలకు చెందిన యువకులు,పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాలు అందజేసి సాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంతో ముదునూరి నివాసం సందడిగా మారింది.

ఈ కార్యక్రమంలో నర్సాపురం వైసిపి మండల అధ్యక్షులు ఉంగరాల రమేష్ నాయుడు. జిల్లా నాయకులు .కడలి రాంబాబు,బీసీ సెల్ అధ్యక్షులు కంకటాల పెద్దిరాజు ,జిల్లా నాయకులు మైలాబత్తుల శ్రీను నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ చిన్నిమిల్లి చంద్రశేఖర్ నియోజవర్గ జిల్లా నాయకులు కొల్లాబత్తుల రవికుమార్,కౌరు సురేష్,వేగి రాజశేఖర్, వింజమూరి హనుమంతు, వల్లభుని శేఖర్,యడ్ల పల్లి హర్ష, జే వి ఆర్,గంటా విజయ్ కుమార్, మైలాబత్తుల నాగరాజు,తెన్నేటి గంగాధర్ రావు, కోడెల్లి వెంకట్రావు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు హేన్లి స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు ఒడుగు రాంబాబు జిల్లా యూత్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ బొక్క నరసింహస్వామి రేఖ రాజేష్. మండల కమిటీ సెక్రటరీ ఎర్రంశెట్టి తేజ తదితరులు పాల్గొని శ్రీ కృష్ణంరాజుచే కేకు కట్ చేయించారు.

# పెనుమంట్రలో సంక్రాంతి సంబరాలు



**పెనుమంట్ర, మేజర్ న్యూస్:** సంక్రాంతి సంబరాలులో భా గంగా పెనుమంట్ర గ్రామంలో శెట్టిబలిజ రామాలయం యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి పితాని సత్యనారాయణ తనయడు పితాని వెంకట్ పాల్గొని పోటీలలో విజేతలు అయ్యిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు చింతపల్లి రామకృష్ణ, నరాలశెట్టి వెంకటేశ్వరరావు, వరికూటి సాయికిషోర్, యర్రా రాధేగోపాల్ (బబ్బి), నరాలశెట్టి ఆదినారాయణ,వేంద్ర కొండలరావు, కర్రి నాగిరెడ్డి, ద్వారంపూడి నాగిరెడ్డి, భూపతి రాజు రవీంద్రరాజు, గ్రామ ప్రజలు, యూత్ పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా బీబీజీ గ్రూప్ బంపర్ ఆఫర్

– ప్లాట్ కొనుగోలు చేసే ప్రతి పెట్టుబడిదారుడికి ఉచిత రిజిస్ట్రేషన్
– లక్కీ డ్రాను కూడా ప్రవేశపెట్టిన బీబీజీ ఇందులో విజేతకు ఉచితంగా ఒక ప్లాట్



**భీమవరం,మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని, రియల్ ఎస్టేట్ రంగంలోనే మొట్టమొదటిసారిగా బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బిబిజి) ఒక చారిత్రక ఆఫర్‌ను ప్రకటించింది. కేవలం జనవరి నెలకు మాత్రమే పరిమితమైన ఈ ఆఫర్ ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు కొత్త నిర్వచనం ఇవ్వనుంది. "ఉచిత రిజిస్ట్రేషన్ నుండి ఉచిత ప్లాట్ వరకు" (From Free Registration To Free Plot ) అనే పేరుతో చేపట్టిన ఈ ప్రచారం, కచ్చితమైన పొదుపుతో పాటు అద్భుతమైన బహుమతిని కూడా అందిస్తోంది. ఈ ప్రాంతంలో పండుగ వేళ లభించే అత్యంత ఆకర్షణీయమైన ఆఫర్లలో ఇది ఒకటిగా నిలుస్తోంది.ఈ ప్రత్యేక సంక్రాంతిలో భాగంగా, జనవరి 2026లో బిబిజి ప్లాట్‌లో పెట్టుబడి పెట్టే ప్రతి కొనుగోలుదారుడికి ఉచిత రిజిస్ట్రేషన్ సౌకర్యం లభిస్తుంది. ఈ వేడుకను మరో స్థాయికి తీసుకెళ్తూ, బిబిజి ఒక లక్కీ డ్రాను కూడా ప్రవేశపెట్టింది. ఇందులో ఒక విజేతకు ఉచిత ప్లాట్ లభిస్తుంది. రియల్ ఎస్టేట్ రంగంలోనే మునుపెన్నడూ లేని అపూర్వమైన ఆఫర్‌గా ఇది నిలుస్తోంది. మరిన్ని వివరాల కోసం కస్టమర్లు 2026 జనవరి 9, 10,11 తేదీలలో విజయవాడలోని క్రెడాయ్ ప్రాపర్టీ షో,ఎ కన్వెన్షన్ సెంటర్‌లోని స్టాల్ నెం. 5ని సందర్శించవచ్చు. ఆఫర్ గురించి మరిన్ని వివరాలను పొందడానికి కస్టమర్లు 040-69032244కు కాల్ చేయవచ్చు లేదా వారి వెబ్‌సైట్:https://amaravati.bbgindia.comని సందర్శించవచ్చు .ఈఆఫర్ వేగంగా అభివృద్ధి చెందుతున్న అమరావతి ప్రాంతంలోని మూడు ఎంపిక చేసిన బిబిజి ప్రాజెక్టులకు వర్తిస్తుంది. బెవర్లీ హిల్స్ కాజా (కాజా), ఫార్చ్యూన్ ఎంపైర్ సిటీ (చలివేంద్రపాలెం), క్యాపిటల్ వెస్ట్ (కొండ పావులూరు). అధిక వృద్ధి ఉన్న ప్రాంతాలలో వ్యూహాత్మకంగా ఉన్న ఈ ప్రాజెక్టులు, పక్కా ప్రణాళికతో, పటిష్టమైన మౌలిక సదుపాయాలు, జీవనశైలికి అవసరమైన వసతులతో రూపొందాయి.ఇవిసొంత ఇంటి అవసరాలకు, దీర్ఘకాలిక పెట్టుబడి దారులకు ఎంతో అనువైనవి. అమరావతి ప్రధాన పెట్టుబడి కేంద్రంగా ఎదుగుతున్న తరుణంలో, బిబిజి అందిస్తున్న ఈ పండుగ ఆఫర్ కొనుగోలుదారులకు రెండు రకాల ప్రయోజనాలను చేకూరుస్తోంది. ఉచిత రిజిస్ట్రేషన్ ద్వారా తక్షణ నగదు పొదుపు,లక్కీ డ్రా ద్వారా ఉచిత ప్లాట్ గెలుచుకునే అవకాశం. ఈ మూడు ప్రాజెక్టులలో పెట్టుబడి పెట్టే మొదటి 100 మంది కొనుగోలుదారుల నుండి లక్కీ డ్రా విజేతను ఎంపిక చేస్తారు. ఇది ఈ ఆఫర్‌కు మరింత ప్రాధాన్యతను, ప్రత్యేకతను చేకూరుస్తోంది. ఈ ఆఫర్ ప్రారంభం గురించి బీబీజీ ఇండియా సీఎండీ ఎం.వి. మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే కొత్త ఆరంభాలకు, సిరిసంపదలకు నిదర్శనం. ఈ పండుగ ఆఫర్ ద్వారా మా కస్టమర్లకు కేవలం ప్లాట్లు మాత్రమే కాకుండా, నమ్మకాన్ని ,విలువైన లాభాలను అందించాలని భావిస్తున్నాం. రియల్ ఎస్టేట్ పెట్టుబడిని పారదర్శకంగా, ప్రతి ఒక్కరికీ లాభదాయకంగా మార్చాలన్నదే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. 2006లో స్థాపించబడిన బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బిబిజి), అత్యుత్తమ ప్రణాళికతో కూడిన కమ్యూనిటీలను,ప్రీమియం ల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ అవకాశాలను అభివృద్ధి చేయడంలో అవార్డులు పొందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ బ్రాండ్. గత 19 ఏళ్లలో బిబిజి 23 క్లస్టర్లలో 300కు పైగా ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసింది. 24 జాతీయ అవార్డులను అందుకున్న ఈ సంస్థ, 1.8 లక్షల మందికి పైగా సంతృప్తికరమైన కస్టమర్ల నమ్మకాన్ని పొందింది. తద్వారా తెలుగు రాష్ట్రాలలో అత్యంత కస్టమర్ సెంట్రిక్ రియల్ ఎస్టేట్ బ్రాండ్‌లలో ఒకటిగా నిలిచింది.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం



**భీమడోలు ,మేజర్ న్యూస్,** గుండుగొలను గ్రామంలో పారిశుద్ధ్య పరిరక్షణకు, చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు సహకరిస్తున్న ,విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని, పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. సంక్రాంతి పురస్కరించుకొని, వారు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా గ్రామస్తులు, వారికి పాదాభివందనం చేసి, నూతన వస్త్రాలతో సత్కరించారు. దాతలు వారికి భోజన సదుపాయం కల్పించారు. స్వచ్ఛంద సంస్థ శ్రీ విఘ్నేశ్వర దివ్యాంగుల సేవా సమితి, నిర్వాహకులు శ్యామల రాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ జాహ్నవి పాల్గొన్నారు. ఇదే క్రమంలో సేవా సమితి నిర్వహిస్తున్న నెలవారీ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 60 మంది దివ్యాంగులకు బియ్యం,పండ్లు, కూరగాయలను దాత పూడి శ్రీనివాసరావు సహకారంతో అందజేశారు. ఇదేవిధంగా సేవా సమితి ఆధ్వర్యంలో భీమడోలు కి చెందిన చిలుకూరి సుధాకర్ దివ్యాంగులకు స్టీలు భోజనం ప్లేట్లు అందజేయడంతో పాటు భోజనం సదుపాయాన్ని కల్పించారు. కార్యక్రమంలో గ్రామాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# శృంగ వృక్షంలో పూర్వపు విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



**పాలకోడేరు, మేజర్ న్యూస్,** శృంగ వృక్షం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 2002 –2003 పదో తరగతి పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం అత్యంత ఘనంగా జరిగింది. పదో తరగతి చదివి 22 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అప్పటి పూర్వపు విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి వచ్చి ఒకే చోట కలుసుకొని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. స్నేహితులంతా ఒకరి కొకరుఅన్యోన్యంగా ఆప్యాయతగా పలకరించుకుంటూ గత అనుభవాలను నెమర వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు సూరిబాబు, ఉపాధ్యాయులు సాయి శ్రీనివాస్, సుబ్బరాజు, జమీమా, రాజశేఖర్, కామన నాగేశ్వరరావు, రమనా నాగేశ్వరరావు, సుధారాణి, కోటేశ్వరరావు, శ్రీనివాస్, పుష్పవతి, సాంసంన్, బేబీ రాణి, కృష్ణవేణి, గోపాలకృష్ణ, పూర్వపు విద్యార్థులు ఉంద్రు నరేష్, మారేడు సతీష్, తోలేటి శ్రీరామచంద్రమూర్తి ,అక్కల భాస్కరరావు, చొప్పల రమేష్, తులసి రామ్, జద్దు నాగ భూషణం, పాల కాంత రావు, మణికంఠ , హరి నాగ కృష్ణ, అన్నపూర్ణ, విజయలక్ష్మి, రజిని, వరలక్ష్మి, అంజమ్మ, ఉమా , పార్వతి, సరోజినీ, మాధవి పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** కుక్కునూరు పోలీసు వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను సిఐ రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టోర్నమెంట్ కు మొత్తం 26 టీంలు నమోదు చేసుకున్నారని అందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 15వేలు రెండవ బహుమతి 10వేల రూపాయలు మ్యాచ్‌రిఫరీగా పుల్లప్ప గూడెం గ్రామానికి చెందిన సుబ్బారావు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజా రెడ్డి,స్టేషన్ సిబ్బంది ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు,నగదు అందజేత



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక 10వ వార్డ్‌లో తామ్రపల్లి తులసి, సుబ్రమణ్యం నివాసం ఉంటున్నారు,సుబ్రమణ్యంకి కాలు తీసివేయడంతో గత కొంత కాలంగా అనారోగ్యం కారణంగా కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుంది,నిరు పేద కుటుంబం అని తెలుసుకుని ఆ కుటుంబానికి వైఎస్ఆర్సీపీ పార్టీ తరపున నాలుగు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం బస్తా, 2వేలు నగదును ఆర్థిక సహాయం అందజేసిన న్యాయ వాది వైఎస్ఆర్ సీపీ మహిళా విభాగం స్టేట్ ప్రధాన కార్యదర్శి కాకినాడ జిల్లా మహిళా విభాగం ఇంఛార్జి కర్రా జయ సరిత.

ఈ కార్య క్రమంలో 10 వ వార్డ్ ఇంఛార్జి చదల వాడ సాల్మన్ రాజు , వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు రాపాక శివ కుమార్ ,గంగోలుశ్రీను , చదలవాడ నాగార్జున , వంగలపూడి జయ రాజ్ ,గంగోలురాజ శేఖర్ ,లక్ష్మీ, వెంకట్ లక్ష్మీ, నాగ లక్ష్మీ,సత్యవతి,పసుపులేటి కుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేసిన సొసైటీ చైర్మన్ నరేన్



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ విడుదల సందర్భంగాసంక్రాంతి పండగ పురస్కరించుకుని మండలంలోని చిట్టవరం గ్రామంలో స్థానిక అంజనాపుత్ర చిరంజీవి యువసేన ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలు కార్యక్రమానికి అతిథులుగా నరసాపురం అన్నపూర్ణ థియేటర్ అధినేత అందే రవికుమార్, పవన్ కళ్యాణ్ సెక్యూరిటీ విభాగం కోఆర్డినేటర్ కొప్పర్రు పిఏసిఎస్ అధ్యక్షులు అందే నరేన్ విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా పిప్పళ్ళ సుప్రజ, కె రత్నశ్రీ లు వ్యవహరించారు.

అభిమానులు కోపల్లి శ్రీనివాస్ పోలిశెట్టి బాబి గ్రంధి శ్రీనివాస్ జద్దు సత్తిబాబు చెన్నంశెట్టి నాగు పోలిశెట్టి సత్తిబాబు పైడికొండల కృష్ణ చల్లా భాస్కర్ నక్క శ్రీనివాస్ విస్సా బుజ్జి కేసరి రంగారావు చల్లా హేమ తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా త్రాగునీరును అందజేయడం గర్వించదగ్గ విషయం




కొయ్యలగూడెం ,రూరల్ మేజర్ న్యూస్ : సురక్షితమైన మంచినీటి సౌకర్యాన్ని ప్రజలకు అందించేందుకు ఆర్వోవాటర్ ప్లాంట్ ద్వారా ఉచితంగా త్రాగునీరును అందజేయడం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే చెర్రి బాలరాజు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కొయ్యలగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తసమాజ సేవకులు కొల్లూరి(సత్తిబాబు) సత్యనారాయణ ఔదార్యంతో, తల్లిదండ్రులైన కొల్లూరి భాస్కరరావు, వెంకటలక్ష్మి, పేరు మీద 10 లక్షల రూపాయలు వాటర్ ప్లాంట్ ను బహుకరణ చేశారు.

కొల్లూరి సత్యనారాయణ జన్మదిన పురస్కరించుకుని ఆదివారం శాసనసభ్యులు ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించారు. రానున్న వేసవికాలం దృష్ట్యా ప్రజలకు ఉచిత మంచినీటి సౌకర్యాన్ని అందించాలనే సంకల్పంతో రూపాయి ఖర్చు లేకుండా ప్రజలు ఉచితంగా అందించే త్రాగునీరు వృధా చేయకుండా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్, రామానుజాపురం సొసైటీ అధ్యక్షులు కోన శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మట్ట సత్యనారాయణ, జనసేన నాయకులు కోన కుమార్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మహమ్మద్ గౌస్ జానీకి నివాళులర్పించిన వైసిపి నేత జయప్రకాష్




ఏలూరు, మేజర్ న్యూస్: స్థానిక ఆదివారం పేటకు చెందిన వీణ గౌస్ జానీ ఇటీవల స్వర్గస్తులైనారు ఈరోజు వారి సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని వారికి నివాళులర్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్ (జెపి), నగర అధ్యక్షులు గుడిదేసి శ్రీనివాస్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నేరుసు చిరంజీవి, జిల్లా అధికార ప్రతినిధి జాన్ గురునాథ్,నగర బీసీ సెల్ అధ్యక్షులు కిలాడి దుర్గారావు,జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొల్లిపాక సురేష్, పసుపులేటి దినేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటీల విజేతలకు బహుమతులు




పాలకొల్లు, మేజర్ న్యూస్ : స్థానిక యడ్ల గణేష్ రావు సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడలు ఫైనల్ మ్యాచ్లో విజేతలకు సంగినీడి రంగబాబు మొదటి బహుమతి కొంతేరు చింటూకి అందజేశారు, రెండవ బహుమతి కనక దుర్గ ఫ్రెండ్స్ యూనియన్ ద్వారా ఇచ్చారు,ఈ సందర్భంగా రంగబాబు మాట్లాడుతూ యడ్ల తాతాజీ అనేక సేవా కార్యక్రమాలు చేశారని చిరు వ్యాపారులకు నాలుగు చక్రాల తోపుడు బళ్ళు ఇవ్వటం, ఎవరైనా అనారోగ్యం పాలైతే తన దృష్టికి వచ్చిన వారికి వైద్య సౌకర్యాలు కల్పించడం,అదే విధంగా కాలు లేని వారికి తన దృష్టికి వచ్చిన వారికి కాళు పెట్టించి అనేక మందిని ఆదుకున్నారని ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు ,సోమవారం ఉదయం 9 గంటలకు మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నామని సేవా ఫౌండేషన్ సంస్థ చైర్మన్ యడ్ల తాతాజీ తెలిపారు.

## వడ్డే ఓబన్నకు ఘన నివాళులు



ఏలూరు,మేజర్న్యూస్ : ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు ఏలూరు జిల్లా కలెక్టరేట్లో ఘనంగా జరిగాయి.జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వడ్డే ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ బ్రిటిష్ వారిపై ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన పోరాటంలో ఆయనకు సహాయకుడిగా ఉంటూ వడ్డే ఓబన్న చేసిన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమని, దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన వారిలో వడ్డే ఓబన్న ఒకరన్నారు. 1857 సిపాయి తిరుగుబాటుకు దశాబ్దం ముందే బ్రిటిష్ సామ్రాజ్యవాద పునాదులను పెకిలించేందుకు విప్లవానికి అసమానమైన ఊపిరి పోసి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నుముకల నిలిచిన సర్వ సైన్యాధ్యక్షుడే వడ్డే ఓబన్న అన్నారు. వారుసాగించిన అలుపెరుగని పోరాట చరిత్రక నేపథ్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చైతన్యలో సంక్రాంతి సంబరాలు



చింతలపూడి,మేజర్న్యూస్ : స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. సంక్రాంతి సంబరాలలో భాగంగా భోగిమంటలు, పిండివంటలు, గాలిపటాలు, భోగిపళ్ళు, రంగవల్లులు, గంగిరెద్దు ఆటలతో, విద్యార్థుల కేరింతలతో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానాచార్యులు వరలక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ సంక్రాంతి అంటే సంకరుడు పుష్యమాసంలో ధనస్సురాశిలో ప్రవేశించడాన్ని సంక్రాంతిగా జరుపుకుంటామని తెలియజేశారు. ఏ.జి.యమ్ పార్థసారథి రీజినల్ ఇంచార్జ్ ఉదయభాస్కర్ మాట్లాడుతూ భోగిపళ్ళను చిన్నపిల్లల మీద పోయడానికి గల కారణాన్ని ఈ విధంగా తెలిపారు.

చిన్న పిల్లలకు అంటే 11 సంవత్సరాల వయసు వచ్చేవరకు భోగిపళ్ళని వాళ్ళ యొక్క శిరస్సుల మీద వేస్తారని ఈ విధంగా వేయడం వలన బ్రహ్మరంధ్రం అనేది తెరుచుకుంటుందని జ్ఞానోదయం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు ,అకాడమిక్ డిన్ చెన్నకేశవులు, సి బ్యాచ్ ఇంచార్జ్ మధు, ఏ.ఓ రవీంద్ర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో మొక్కజొన్న రైతుల బెంబేలు



చాట్రాయి,మేజర్ న్యూస్ : అల్పపీడనం ప్రభావంతో మండలంలో గత రెండు రోజులుగా ఆకాశం మేఘావృతమై ఉంటుంది. ఆదివారం ఉదయం నుండి పలు దఫాలుగా చాట్రాయి మండలంలో పలుచోట్ల వర్షపు చినుకులు పడ్డాయి. మండలంలో ప్రస్తుత తరుణంలో అధిక విస్తీర్ణంలో రైతులు మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ప్రస్తుత తరుణంలో మొక్కజొన్న క్రాసింగ్ దశకు చేరుకోవడంతో రైతులు బెంబేలెత్తుతున్నారు. సంక్రాంతి పండుగ తరుణంలో వర్షాలు పడినట్లు అయితే కోడిపందాలకు సైతం అడ్డంకిగా మారుతుందని పందెం రాయుళ్లు లోలోన మదన పడుతున్నారు. అలాగే ఇతర ప్రాంతం నుండి వచ్చే బంధువులకు సైతం వర్షం కారణంగా ఇబ్బందులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు




జీలుగుమిల్లి, మేజర్ న్యూస్: ఎన్ని రోజులు అయింది రా చూసి ఎంత కాలం అయింది ఏమే పలకరించి ఎలా ఉన్నారు మాస్టారు ఆరోగ్యం నహకరిన్తుందా అంటూ ఒకరి కొకరు ఆప్యాయ పలకరింపులు కళ్ళల్లో ఆనంద భాష్పాలు ! అందరూ కలిసి చదువు నేర్పిన గురువులను ఆప్యాయంగా పలకరింపులు. అంతా పాతికేళ్లు వెనక్కి వెళ్లిన విద్యార్థులు 25 ఏళ్ల క్రితం చదివిన పాఠశాలలో మళ్ళీ అంతా ఒకచోట కలిసి ఆత్మీయ పలకరింపు ఆ మధుర క్షణాలను మళ్లీ తీసుకు వచ్చినట్లు ఉంది అని విద్యార్థులు భావద్వేగానికి లోనైన సంఘటనలు. జీలుగుమిల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో 2000-2001 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు పాతిక సంవత్సరాల తర్వాత సిల్వర్ జూబ్లీ పేరుతో ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తమకి విద్య నేర్పిన గురువులను పిలిచి సన్మానం చేసి వారి నుండి దీవెనలు తీసుకున్నారు.

## నేడు కలెక్టరేట్ వద్ద బిజెపి ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమం



చాట్రాయి,మేజర్న్యూస్, భారతీయ జనతా పార్టీ వారి ఆధ్వర్యంలో జనతా వారధి (మీ సమస్య మా బాధ్యత.) కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటల నుండి జరుగునని ఏలూరు జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు బుర్రి శ్రీకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏలూరు జిల్లాలో అన్ని మండలాల నుండి ప్రజలు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు వచ్చి అందించాలని ఆయన కోరారు. మీ సమస్యలను సంబంధిత అధికారుల దగ్గరకు నేరుగా తీసుకువెళ్లి మాట్లాడి సమస్య పరిష్కార ప్రయత్నం చేసే బాధ్యత జనతా వారధి ప్రోగ్రాం ఏలూరు కన్వీనర్ నగరపాటి సత్యనారాయణ, కో కన్వీనర్లు కుర్ర సుబ్బారావు, నెరుసు నెలరాజుల ఆధ్వర్యంలో కృషి చేయడం జరుగుతుందన్నారు. కలెక్టర్ ఆఫీస్ నందు ప్రత్యేకముగా బిజెపి లోగో మీద కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కనుక ప్రజలందరూ సమస్యలను విన్నవించాలని శ్రీకర్ కోరారు.

# యువతను సన్మార్గంలో నడిపించేది క్రీడలే : మంత్రి నిమ్మల





**– ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** మనసంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతి పండుగ పేరుతో యువత కోడి పందాలు, జూదం ఆటలు వంటి చెడు మార్గంలో పయనించకుండా కుండా నివారించే శక్తి క్రీడలకు మాత్రమే ఉందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.పాలకొల్లులో ఆదివారం సాయంత్రం బిఆర్ఎంబి మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా కీర్తిశేషులు ఆడిటర్ కలిగింది రామరాజు పేరుతో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి కబడ్డీ పురుషుల,మహిళల టోర్నమెంట్ పోటీల ప్రారంభ సభలో ఆయన మాట్లాడారు. ముందుగా కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జాతీయ జెండాను, జిల్లా ఎస్పీ నయీం అస్మి క్రీడా జెండాను ఆవిష్కరించారు.

జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడాకారులకు అందజేశారు.శాంతిసందేశంగా పావురాలను, బెలూన్లను గాల్లోకి వదిలారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కబాడీ జట్ల క్రీడాకారులు అతిథులను పరిచయం చేసుకున్నారు. ఈనెల 14వ తేదీ వరకు నాలుగు రోజులు పాటు రాత్రింబవళ్లు ఫ్లడ్ లైట్లు వెలుతురులో జరిగే పోటీలు అత్యంత ఉత్సాహబలిత వాతావరణంలో మొదలయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ సంక్రాంతి సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, అలాంటి పండుగ వేళ క్రీడా పోటీల నిర్వహణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తుందన్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ధర్మారావు ఫౌండేషన్ ద్వారా ఇలాంటి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కీర్తిశేషులు ఆడిటర్ కలిదిండి రామరాజు సేవలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకుంటూ,ఆయన పేరుతో జాతీయ స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ గర్వకారణమన్నారు. జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ప్రతి ఏటా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తూ జాతీయ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం పట్ల మంత్రి రామానాయుడు అభినందించారు.జిల్లా ఎస్పీ అస్మి మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేలా ఇటువంటి టోర్నమెంట్లు నిర్వహిస్తున్న రామానాయుడు ను ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కీర్తిశేషులు రామరాజు సతీమణి జయలక్ష్మి, పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్‌రాజు,నరసాపురం ఆర్డీవో దాసిరాజు, నరసాపురం డి.ఎస్.పి శ్రీ వేద, జిల్లా రైస్ మిల్లర్ సంఘ అధ్యక్షులు రామరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్‌టివిఎన్‌లో పూర్వ విద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనం



**పెంటపాడు, మేజర్‌న్యూస్;** పెంటపాడులోని ఎస్‌టివిఎన్ పాఠశాల యందు 1986–1987 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్ధులంతాసమావేశమయ్యారు.సుమారు 200మంది కలసి పాఠశాల ఆవరణలో, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆత్మీయ సమావేశం జరుపుకున్నారు. దేశ విదేశాలలో వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్ధులంతా కలసి వచ్చి పాఠాలు చెప్పిన గురువులను సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్ధులు కూడా వాళ్లలో వాళ్లు సన్మానించుకున్నారు. పాఠశాల యందు చిన్న చిన్న మరమ్మత్తులు చేయించారు. పెంటపాడు మండలం ముదునూరులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 50 మంది చిన్నారులకు వైట్ స్కూల్ డ్రెస్సులు, గుర్తింపు కార్డ్ లు ఉచితంగా పంపిణీ చేశారు.

# క్యాన్సర్ బాధితులకు చెక్కులు

**– అందించిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు**

**ఉండి,మేజర్‌న్యూస్:** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న 20 మంది బాధితులను గుర్తించి ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు చొప్పున చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని యండగండి విశాల పరపతి సహకార సంఘం చైర్మన్ మంతెన రవి వర్మ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ గత 6 నెలల కాలంలో మంతెన రవి వర్మ ఆధ్వర్యంలో యండగండి విశాల పరపతి సహకార సంఘం మరింత పురోభివృద్ధి చెందిందని రాష్ట్రస్థాయిలోనే ప్రథమ స్థానానికి చేరుకుందని కొనియాడారు. యండగండి విశాల పరపతి సహకార సంఘం అధ్యక్షులు మంతెన రవివర్మ తన బ్యాంకు పరిధి గ్రామాల్లోని క్యాన్సర్ బాధితులను గుర్తించి వారికి మొదటి విడతగా ఒక్కొక్కరికి 10 వేల రూపాయల చొప్పున చెక్కులు అందించడం జరుగుతుందన్నారు.తర్వాత నెల నుంచి మొదటి తారీకున ప్రతి ఒక్కరికి 2 వేలు రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు. యండగండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇంకా ఎవరైనా క్యాన్సర్ రోగులు ఉన్నట్లయితే వారిని గుర్తించి సొసైటీ చైర్మన్ రవి వర్మకు సమాచారం ఇవ్వాలని ఎక్కువమంది రోగులు ఉన్నట్లయితే దాతల సహకారంతో వారికి సహకారంఅందించేందుకుచర్యలు తీసుకుంటామన్నారు. 20 మంది క్యాన్సర్ బాధితులకు 10 వేల రూపాయలు చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న ప్రభుత్వ



జూనియర్ కళాశాలకు కంప్యూటర్ ను బహుకరించారు. అనంతరం త్రిసభ్య కమిటీ సభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు, కనుమూరి భరత్ వర్మ, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ జుత్తిగ నాగరాజు లను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో త్రిస్సభ్య కమిటీ సభ్యులు బండారు వీర రాఘవులు,అన్నెపు అప్పారావు జిల్లా కో–ఆపరేటివ్ అధికారి ఎస్ మురళీకృష్ణ, సబ్ డివిజన్ కో–ఆపరేటివ్ అధికారి సత్యనారాయణ, సొసైటీ కార్యదర్శి చెరుకువాడ రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో సి ఎస్ వి రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ కే సూర్యనారాయణ రాజు, పీహెచ్సీ వైద్యులు డాక్టర్ బెన్నీ శామ్యూల్, డాక్టర్ ఐసీ కీర్తన, కూటమి నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు.ప్రజలుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమసమస్యలకు పరిష్కారం పొందాలని తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం జనవరి 12న కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam. ap.gov.in వెబ్సైట్ నందు వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలోకూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్,మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు.

**ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్ –**ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ఉదయం10 గంటలకు రెవెన్యూక్లినిక్ నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లాలోని మండల తహసీల్దార్లు తప్పనిసరిగా ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు హాజరై వినతులను స్వీకరిస్తారని తెలిపారు. రైతులు, ప్రజలు తమ భూసంబంధిత సమస్యలు, రెవెన్యూ సమస్యలను ఈ రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## 11 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**చాట్రాయి,మేజర్ న్యూస్,** మండలంలోని 11 మందికి ముఖ్యమంత్రి ఆరోగ్య నిధి చెక్కులను అందజేసినట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఇజ్జి గాని వెంకటేశ్వరరావు తెలిపారు. 11 మందికి గాను 4 లక్షల 6 వేల 935 రూపాయలు చెక్కులను ఆదివారం అందించినట్లు తెలిపారు. మండలానికి చెందిన పలువురు రోగులు వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారి పరిస్థితిని మంత్రి కొలుసు పార్ధసారథి దృష్టికి తీసుకు వెళ్లగానే స్పందించి సహాయం అందజేసినందుకు రోగుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బండి ముత్యాలమ్మ ఆలయం వద్ద మాజీ ఎమ్మెల్యే బండారు జన్మదిన వేడుక



**మొగల్తూరు,మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు పుట్టిన రోజు వేడుక మొగల్తూరు మండలం ముత్యాలపల్లి శ్రీ బండి ముత్యాలమ్మ ఆలయం వద్ద అభిమానుల సమక్షంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసారు. ముందుగా బండి ముత్యాలమ్మను దర్శించుకున్నారు.అనంతరం భారీ ర్యాలీగా బయలుదేరి నరసాపురం పట్టణంలోని పలు చోట్ల అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి సరిపల్లి గ్రామం చేరుకున్నారు.